రెసిడెన్షియల్ హాస్టళ్లను పర్యవేక్షణ చేయని రోనాల్డ్ రోస్

ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్

కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త: కొల్చారంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ హాస్టల్ ప్రిన్సిపాల్‌పై సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల రాష్ట్ర కార్యదర్శి రొనాల్డ్ రోస్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. ఇక్కడ పౌష్టికాహారం అందకపోవడంతో విద్యార్థినిలు అనారోగ్యానికి గురవుతూన్నరని, త్రాగడానికి మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బుధవారం మండల కేంద్రమైన ల్చారంలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ హాస్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విద్యార్థినిలకు పెట్టే ఆహారంలో పురుగులు వస్తున్నాయని, నీళ్ల చారు, ఉడికి ఉడకని కూరలతో తినలేకపోతున్నారన్నారు. పరికరాలు పనిచేయపోవడంతో చేతుల మీదుగా చేయడంతో సరైన మోతాదులో అందడం లేదన్నారు. మెనూ పాటించడం లేదని, ప్రిన్సిపాల్ ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించడం లేదన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక హాస్టళ్లలో ఇష్టారాజ్యం అయిపోయిందని మండిపడ్డారు.

అసమర్థ బిజెపి పాలనను తరలికొట్టాలి : ఎమ్మెల్యే

జహీరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పాలన చేస్తోందని, అసమర్థ భారతీయ జనతా పార్టీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ప్రతి ఒకరుపై ఉందని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన వెంటనే గ్యాస్ ధరలను పెంచడం ఆనవాయితీగా తీసుకున్నట్లుగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మరో మారు గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల నడ్డీ విరగొట్టిందని విచారం వ్యక్తం చేశారు. రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోది ధరలను పెంచి కానుకలుగా ఇచ్చినట్లు ఉన్నారని వ్యంగంగా ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాక ముందు గ్యాస్ ధర 4వందల రూపాయలు ఉండేందని, ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందని మండిపడ్డారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల బతుకులు బుగ్గిపాలవుతాయని, నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుకుంటాయని వాపోయారు.

వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి1 ప్రభాతవార్త: వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజర్షిషా విజ్ఞప్తి చేశారు. బుధవారం తన ఛాంబర్‌లో జంతు హింస నివారణ కమిటీ సమావేశంలో వీధి కుక్కలు, కోతుల బెడద నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులు, ప్రజలకు తెలపాలన్నారు. జంతు జనన నియంత్రణకు మెదక్ పట్టణంలో నిర్మిస్తున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందులో కోతుల సంరక్షణ కొరకు కూడా సదుపాయాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని, తద్వారా ఈ కేంద్రాన్ని జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు సద్వినియోగం చేసుకోవడానికి వీలుంటుందని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారికి సూచించారు. వీధి కుక్కల బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాళ్ల నుండి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వహకులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకట శైలేష్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, డీఈవో రాధాకిషన్, పశు సంవర్ధక శాఖాధికారి విజయశేఖర్‌రెడ్డి, సహాయ సంచాలకులు వెంకటయ్య, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నవీన్‌బాబు, వాణిజ్య పన్నుల అధికారి రాంచందర్, మున్సిపల్ కమీషనర్లు మోహన్, ఉమాదేవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్‌లో ర్యాలీ, మానవహారం

నర్సాపూర్ చౌరస్తాలో మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు

నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త: ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడి టీచర్ల, ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా బుధవారం నర్సాపూర్‌లో చిల్డ్రన్ పార్క్ నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు బారీ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐసిడిఎస్‌ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని వారు మండిపడ్డారు.రాష్ట్ర ప్రభు త్వం కేంద్రం పెంచిన వేతనాలు టీచర్లకు 1500 లు,మిని అంగన్‌వాడి టీచర్లకు 1250, ఆయా లకు 750, వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా వాడుకోవడం సిగ్గు చేటని అన్నారు. అంగన్‌వాడిలు 26 రకాల పనులు ఆన్‌లైన్ లో చేయాలంటే తలనొప్పిగా మారిందన్నారు. ఈమేరకు ఆన్‌లైన్ విదానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంగన్‌వాడి టీచర్లకు 26 వేల వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించి రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ 8 లక్షలు ,ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు విజయ, వరలక్ష్మి, ఉపా ధ్యక్షులు ధనలక్ష్మి, సువర్ణ, నాయకుల జనబాయి, సునీత, సరిత, వీణ, రాజియా, దుర్గమ్మ, కమల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వం

చాయ్ వాలాకు కట్టెల పోయ్యిపై చాయ్ పెట్టి నిరసన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

కేంద్రంలోని మోడీ సర్కారు రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డివిరుస్తుందని బిఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు బూర విజయ, నందాదేవి, టైగర్ నర్సమ్మ, అకుల సుశీలలు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల హౌసింగ్ బోర్డు చౌరస్తాలో పెరిగిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా బుధవారం బిఆర్ఎస్ మహిళ విభాగం శ్రేణులు రోడ్డుపై బైఠాయించి కట్టెల పోయ్యిపై చాయ్ పెట్టి నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ప్రతి రోజు వినియోగించే వంట గ్యాస్ ధరను ఒక్క రోజులో రూ.50 పెంచడం సరికాదన్నారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు చీటికి మాటికి వంట గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో బిజెపి ప్రభుత్వానికి మహిళలు తగిణ గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నిత్యావసర వస్తువుల ధరలను సైతం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాలసాయిరాం, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, బెదురు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

నేనే రాజు.. నేనే మంత్రి

- 23 లక్షలు వెచ్చించినా ఐపీ సీసీ కెమెరాల జాడెక్కడా?
- అవసరం ఉన్నచోట కనిపించని సిబ్బంది
- సత్రాల కార్యాలయంలో 10 మంది ఉద్యోగులు
- 56 విడిది గృహాలకు 8 మంది ఉద్యోగులు
- కొన్ని సంవత్సరాలుగా నో ఆడిట్

ఏడుపాయల్లో అధ్వాన్నంగా ఉన్న పారిశుద్ధ్య నిర్వహణ దృశ్యం

సంగారెడ్డి బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్య క్షేత్రమైన ఏడుపాయలలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నేనే రాజు.. నేనే మంత్రి అన్న విధంగా వ్యవహరిస్తూ ఆలయ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా దేవాలయ ప్రసిశ్తతను అభాసు పాలు చేస్తున్నారు. పాలకవర్గం, ఎండోమెంట్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఆలయ అభివృద్ధి కుంటు పడుతుంది. నిత్యం వేలాది మంది భక్తులు సందర్శించే ఆలయాన్ని అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉన్నప్పటికీ వ్యక్తిగత అధికార చలాయింపులతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కనీస సౌకర్యాల కల్పనలో విఫలమై భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తరచూ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏదో ఒక అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఆలయ భద్రతకు విశిష్ట ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, డీవీఆర్‌ను నిరూపయోగంగా మారడం అధికారుల నిర్లక్ష్యానికే అద్దం పడుతోంది. ఆలయంలో జరుగుతున్న అధికార దుర్వినియోగంపై ప్రభాతవార్త కథనం.

ఏడుపాయల పుణ్యక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా నిత్యం డేగ కన్నుతో రక్షణ చర్యలు చేప ట్టాలనే సదుద్దేశంతో 2019లో 23 లక్షల రూపాయలు వెచ్చించి 43 ఐపీ సీసీ కెమెరాలు, 6 లక్షల రూపాయలతో రెండు డీవీఆర్‌లను కొనుగోలు చేయడం జరిగింది. అత్యంత ఆధునిక టెక్నాలజీతో పనిచేసే 43 వైర్‌లెస్ ఐసీసీసీ కెమె రాలు కొద్ది రోజులు పనిచేసినప్పటికీ ప్రస్తుతం అవి ఎక్కడు న్నాయో తెలియడం లేదు. దొంగల నుండి భద్రత కల్పించేం దుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఆ సీసీ కెమెరాలను దొంగలు ఎత్తుకెళ్లారని అధికారులు బుకాయిస్తున్నట్లు తెలుస్తుంది. సీసీ కెమెరాలు లేకపోవడంతో 6 లక్షలు వెచ్చించి తీసుకొచ్చిన డీవీఆర్‌లు కొద్ది రోజులు నిరుపయోగంగా పడి ఉన్నాయని ప్రస్తుతం వాటి జాడ తెలియడం లేదని విశ్వస నీయ సమాచారం. జాతర సందర్భంగా మళ్లీ నిధులు వెచ్చించి 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అధికారులు చెప్పినప్పటికీ వాటి ఆనవాళ్లు కూడా ఎక్కడా కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. ఆలయ భద్రతకు పెద్దపీట వేయా ల్సిన అధికారుల నిర్లక్ష్యంతో సీసీ కమెరాలే మాయం కావ డం పట్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భద్రతకు కెమెరాలు మాయం కావడం, హుండీ లెక్కింపులో సీసీ కెమెరాలకు బదులు వెబ్ కెమెరాలు వినియోగించడం అంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని, అమ్మవారి ఆదాయం దోచుకునేందుకే జరుగుతున్న పరిణామాలుగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుద్ధ్య పనుల్లో కనిపించని ఉద్యోగులు

నిత్యం వేలాది మంది భక్తులు సందర్శిస్తూ మొక్కులు చెల్లించి ఆలయ పరిసర ప్రాంతాల్లో, విడిది గృహాల్లో విందులు ఏర్పాటు చేస్తుంటారు. దీంతో విడిది గృహాల్లోనే కాకుండా ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోతుంది. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణకే ఎక్కువ మంది ఉద్యోగుల అవసరం ఉంటుంది. 56 విడిది గృహాలకు గాను కేవలం 2 విడతలుగా 16 మంది ఉద్యో గులు మాత్రమే పని చేస్తున్నారు. ఈ విభాగంలో ఎక్కువ సంఖ్యలో తాత్కాలిక ఉద్యోగులను నియమించుకోవాల్సిన అవసరం ఉన్నా ఆలయ అధికారులు దానిపై దృష్టి సారించడం లేదు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో కుప్పలు తెప్పలుగా పేరుకుపొయిన చెత్తా చెదారంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇలా అవసరమున్న విభాగంలో ఉద్యోగులను నియమించకుండా 56 విడిదిలు ఉన్న సత్రాల కార్యాలయంలో రిజిష్టర్ల నమోదుకు రెండు విడతల్లో 10 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇక్కడ 10 మంది ఉద్యోగులు అవసరం లేనప్పటికీ తాత్కాలిక సిబ్బందిని నియమించి మరీ పనులు చేయిస్తున్నారు. అంతేకాకుండా కంప్యూటర్ ఆపరేటర్ పేరుతో ఒకరుండగా మరొకరిని విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం. దుర్గంధంతో భక్తులు అవస్థలు పడుతుంటే అక్కరకు రానిచోట సిబ్బందిని నియమించడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆలయ అధికారులు

మొక్కుల రూపంలో భక్తులు అమ్మవారికి చెల్లించే కానుకలను ఉపయోగించి ఆలయ అభివృద్ధికి పాటుపడాల్సిన అధికారులే నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను ఇష్టారీత్యా వ్యవహరిస్తూ అనవసర ఖర్చులు చేస్తున్నారు.

పారిశుద్ధ్య విభాగంలో శాశ్వత ప్రాతిప దికన పనిచేసే ఉద్యోగులు పదవి విరమణ పొందుతుం డటంతో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. అదే స్థాయిలో భక్తుల స్థాయిలో భక్తుల తాకిడి పెరుగు తుండటంతో పారశుద్ధ్య కార్మికుల అవసరం ఎక్కువగా ఉంటుంది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత లేదా తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టకుండా రోజు వారి కూలీలతో పనిచేయిస్తూ ఎక్కువ మొత్తంలో డబ్బులు వృధా చేస్తున్నారు. అంతేకాకుండా సత్రాల కార్యా లయంలో ఇతరత్రా పనుల కోసం వారి వ్యక్తిగత సిఫార్సులతో నియా మకాలు జరుపుతూ వారికి గౌరవేతనం చెల్లిస్తున్నారు. ఇద్దరు ఉద్యోగులు సరిపోయే చోట పది మందిని పెడు తూ వారికి అనవసరంగా వేతనాలు ఇస్తూ ఒక రకంగా, అవ సరమైన చోట ఉద్యోగులను నియమించుకోకుండా అధిక డబ్బులు వెచ్చించి కూలీలతో చేయిస్తూ అడ్డగోలుగా ఖర్చులు పెడుతున్నారు. జాతర సందర్భంలోనూ ప్రభుత్వం విడుదల చేసే నిధులతో పాటు ఆలయ నిధులను శాశ్వత ప్రాతి పదికన కాకుండా తాత్కాలికంగా పనులు చేసి నిధులు మాయం చేస్తున్నారు. లక్షల మంది భక్తులు సందర్శిస్తూ అదే స్థాయిలో అమ్మవారికి కానుకలు సమర్పిస్తున్నప్పటికీ ఆలయం మాత్రం అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి చెందడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఆలయ ఆదాయ, వ్యయాలపై నిర్వహించాల్సిన ఆడిట్ కొన్ని సంవత్సరాలుగా నిర్వహించకపోవడంతో అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. హుండీ ఆదాయంతో పాటు ప్రత్యేక దర్శనాల టికెట్లు, ప్రసాదాల విక్రయాలతో వస్తున్న ఆదాయం, అవుతున్న ఖర్చులపై సమగ్రంగా ఆడిట్ నిర్వహిస్తే మన అధికారుల లీలలు మరిన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

కూలీలతో పనులు చేయిస్తున్న దృశ్యం

పెండింగ్‌లో ఉన్న రెన్యూవల్, నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియను

వేగవంతం చేయాలి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, మార్చి1 ప్రభాతవార్త: ప్రస్తుత విద్యా సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకై పెండింగ్‌లో ఉన్న రెన్యూవల్, నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కళాశాలల ప్రధానాచార్యులు, సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, కళాశాలల ప్రధానాచార్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకునే పేద పిల్లలకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు కొండంత అండగా ఉంటుందని, డబ్బు సమస్య లేకుంటే విద్యార్థికి చదువుపై ద్యాస ఉంటుందని, చదువులో చక్కగా రాణిస్తారని అన్నారు. కాబట్టి అర్హులైన ఏ విద్యార్థి కూడా నష్టపోకుండా ఉపకార వేతనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి కళాశాల స్థాయిలో పిండింగ్‌లో ఉన్న 192 దరఖాస్తుల పునరుద్ధరణ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న 201 నూతన రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు, విద్యార్థుల స్థాయి పెండింగ్‌లో ఉన్న బయోమెట్రిక్‌ను పూర్తి చేసి ఈ నెల 15 లోగా హార్డ్ కాపీలను సంబంధిత కార్యాలయాల్లో అందజేయాలని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రధానాచార్యులు, ప్రతినిధులకు సూచించారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో సత్వర చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లకు సూచించామని, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్న కళాశాలలో బయోమెట్రిక్ పెట్టి పూర్తి చేయాలని, ఈ పాస్ లాగిన్‌లో విద్యార్థుల బ్యాంకు వివరాలు తప్పుగా నమోదైతే సరిచేయాలని సూచించారు. విద్యార్థుల కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన ధృవపత్రాలు అన్ని సిద్ధంగా ఉంచుకునేలా అవగాహన కలిగించాలని సూచించాఉ. ఉపకార వేతనాలకు నిధుల కొరత లేదని, కాబట్టి పోస్ట్ మెట్రిక్ ఉపకరా వేతనాల దరఖాస్తుల పునరుద్ధరణ, కొత్తగా రిజిస్ట్రేషన్ క్రియ వెంటనే పూర్తి చేసి డీఎస్‌డీవో లాగిన్‌కుపంపాలని కళాశాలల ప్రధానాచార్యులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, కళాశాలల ప్రధానాచార్యులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరకట్న కేసులో నిందితుడికి 3 నెలల జైలు

కంగ్టి, మార్చి 1, ప్రభాతవార్త: అదనపు కట్నం కోసం వేదించిన భర్తకు 3 నెలల జైలు శిక్షతో పాటు 2వేల రూపాయల జరిమానా విధిస్తూ జూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి బుధవారం ఎస్ ప్రియాంక తీర్పు చెప్పినట్లు ఎస్ఐ కొత్త సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం...2016 సంవత్సరంలో సిద్దంగిర్ల గ్రామానికి చెందిన రత్నమ్మ తన భర్త జయపాల్‌పై వరకట్నం కేసు ధాఖాలు చేసిందన్నారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి జయపాల్‌కు 3 నెలల శిక్షతో పాటు 2వేల రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్ఐ వివరించారు. జరిమానా చెల్లించలేని పక్షంలో మరో నెల రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో వెల్లడించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

తమిళనాడులో రాణించిన తెలంగాణ క్రీడాకారులు

అవార్డుతో క్రీడాకారులు

మిరుదొడ్డి, మార్చి 1, ప్రభాతవార్త: తమిళనాడులోని కాంచీపురం ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో వలిమయి పాలిటెక్నిక్ కళాశాలలో గత నెల 28 నుంచి మార్చి 1 వరకు ఎక్సెల్ కాలేజీలో జరిగిన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన వల్లిమై కళాశాల జట్టులో జిల్లాలోని మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన మద్దెల అనిల్(ఈఈఈ) అదిలాబాద్ జిల్లా రెబ్బెనకు చెందిన పిర్సింగల సాయిచరణ్‌ఈసీఈ) విద్యార్థులు రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ కళాశాల టోర్నమెంట్‌లో పాల్గొని మంచి ప్రావీణ్యం చేపించి వలిమై పాలిటెక్నిక్ కళాశాలను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ క్రీడాకారులు పాల్గొని రాణించి అక్కడి జట్టుని ప్రథమ స్థానంలో నిలపడం పట్ల మెదక్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్యలు హర్షం వ్యక్తం చేశారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం : సీపీ శ్వేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలాలలో ఈనెల 3న 18 యేండ్లలోపు బాల బాలికలకు వేర్వేరుగా మండల స్థాయిలో వ్యాసరచన,చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ ఎన్.శ్వేత తెలిపారు. బుధవారం అమె విలేకరులతో మాట్లాడారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో షీటీం, భరోసా, స్నేహిత కేంద్రాల ద్వారా మహిళలకు పలు సేవలు అందించడం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళల పాత్ర చాల కీలకమైందన్నారు. వ్యాసరచన పోటీలలో భాగంగా బాలురు- సమాజంలో మహిళలు సగం ఉన్న అవకాశాలలో సమానత్వం పొందుతున్నారా..బాలికలు స్త్రీల అభివృద్ధి పురుషుల పతనానికి కారణం కాదు అంశంపై వ్యాసం రాయల్సి ఉంటుందన్నారు. ఉపన్యాస పోటీలో భాగంగా బాలురు- పురుషుడు స్త్రీలను రక్షించే వాడ లేదా హాని కలిగించే వాడా అంశంపై బాలికలు- బాలబాలికలపై లైగింకం హింస నివారించడానికి ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయా అనే అంశంపై 5 నిమిషాలు ఉపన్యాసం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. చిత్రలేఖన పోటీలలో పాల్గొనే వారు షీటీంపై చిత్రాలు గీయాల్సి ఉంటుందన్నారు. మండలాల వారిగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన బాల బాలికలకు తిరిగి ఈనెల 6న పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయిస్తామన్నారు. 18 యేండ్లు దాటిన వారికి ఈనెల 4న పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం వ్యాసరచన, మధ్యాహ్నం ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాసరచన పోటీలో లింగ వివక్ష గృహ హింసకు నివారణ చట్టాలు సరిపోతాయా అ ంశంపై ఉపాన్యాస పోటీలో లాక్ డౌన్ సమయంలో సైబర్ సెప్టీపై ఎటువంటి ప్రభావం పడింది అంశంపై 5 నిమిషాలు ఉపాన్యాసం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈనెల 3న మధ్యాహ్నం వరకు అసక్తి గల వారు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించాలన్నారు. ఆసక్తి గల యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. ప్రతి అంశంలో మొదటి బహుమతిగా రూ.5 వేలు రెండో బహుమతిగా రూ.3 వేలు కన్సోలేషన్ బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో 2 లక్షలకు దాటిన కంటి పరీక్షలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఈనెల 1 వరకు 2 లక్షల పైగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ కంటి సమస్యలు లేని రాష్ట్ర సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రతి రోజు 45 క్యాంపులు నిర్వహించి ప్రతి క్యాంపు ద్వారా 150 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక పర్యవేక్షణ

అమరవీరులకు జవహార్లు చెబుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాదిగ అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం

వెల్దుర్తి, మార్చి 1 ప్రభాతవార్త: మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరిమాదిగ అన్నారు. బుధవారం మాసాయిపేటలో అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచి ప్రాణత్యాగాలుచేసి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వర్గీకరణ సాధించి జాతి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని, అమరుల ఆత్మబలిదానాల, త్యాగాలసాక్షిగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేవరకు వెనుకడుగు వేసేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, నాయకులు స్వామి, రమేష్, దశరథం, సంతోష్, సిద్ధి రమేష్, లచ్చయ్య, నర్సింలు, పరమేష్, మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తున్న కేంద్రం

ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పెంచిన గ్యాస్ సిలండర్ ధరలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రతి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపిపిలు,జడ్పిటీసిలు, పిఏసిఎస్ చైర్మన్‌లు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, ఆత్మకమిటీ చైర్మన్‌లు, డైరక్టర్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం విపరీతంగా గ్యాస్ ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆలయనిర్మాణానికి భూమి పూజలుచేసిన ఆర్యవైశ్యసంఘం సభ్యులు

నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీవీరభద్ర దేవాలయం పక్కనగల స్థలంలో బుధవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ అశోక్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు బోర్లెపు శ్రీనివాస్‌గుప్త, ఫైడి శ్రీధర్‌గుప్త, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త, ముఖ్య కార్యదర్శి జొన్నాడ మల్లేషంగుప్త, కోశాధికారి ప్రొద్దుటూరి శ్రీహరిష్‌గుప్త, ఉపాధ్యక్షుడు సోలేటి చంద్రశేఖర్‌గుప్త, నేతలు నోముల పాండురంగంగుప్త, గౌరవ అధ్యక్షులు రేఖ వెంకన్నగుప్త, నోముల శ్రీనివాస్‌గుప్త, సంఘం సభ్యులు ఉప్పలశ్రీనివాస్‌గుప్త, వెలది ప్రవీణ్‌గుప్త, నోముల సుధాకర్‌గుప్త, జూలూరి భైరయ్యగుప్త, నోముల వీరేశ్‌గుప్త, వ్యాపారవేత్త అశోక్‌గుప్త, కొత్త నవీన్‌గుప్త, సింగారపు సంతోష్‌గుప్త, కొత్త శ్రీనివాస్‌గుప్త, శీల కృష్ణమూర్తి గుప్త, ఇమ్మడి హన్మంతరావుగుప్త, దేవిగారి నర్సింలుగుప్త, ఎర్రం భైరవ ప్రసాద్‌గుప్త, ఆకుల రవిందర్‌గుప్త, విట్ట నాగేశ్‌గుప్త, మాచర్ల శ్రీనివాస్‌గుప్త, గందె ప్రభుశంకర్‌గుప్త, ఎర్రం శంకర్‌గుప్త, నేతి బాలశేఖర్‌గుప్త, ఐత శేఖర్‌గుప్త, సూరిశెట్టి శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌వి గోసాన్‌పల్లి గ్రామ అధ్యక్షుడు బిజెపిలో చేరిక

పార్టీ కండువ కప్పుతున్న ఎమ్మెల్యే

దుబ్బాక, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిదిలోని గోసాన్‌పల్లి గ్రామనికి చెందిన బిఆర్ఏస్ పార్టీ విద్యార్ధి విభాగం గ్రామ అధ్యక్షుడు మాడుగుల అశోక్‌యాదవ్ బిఆర్ఏస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన అనంతరం బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేమాధవనెని రఘునందన్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ దుబ్బాక నియెజకవర్గ అభివృద్ధి కేవలం రఘునందన్ రావుతోనే సాధ్యమన్నారు. దుబ్బాక నియెజకవర్గం సమస్యలు అసెంబ్లిలో గలమెత్తి సమస్యలను దశలవారిగా పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే దుబ్బాక నియోజకవర్గ ప్రజల మద్దతు ఉంటుందన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త: పోలీసులు నిర్వహిస్తున్న సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ జక్కపల్లిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మోడల్ స్కూల్ నుంచి తునికి నల్ల పోచమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆలయం వద్ద విద్యార్థులు ఉపాధ్యాయలు కళాప్రదర్శనలు నాటికలు, పాటలు, నృత్యాల రూపంలో ప్రదర్శనలు ఇచ్చి సైబర్ నేరాలకు లోను కావద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరామారావు, ప్రతిభ, ఝాన్సి రాణి, ఉపాధ్యాయుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల, విద్యార్థులు

ఈ పాపం ప్రభుత్వానిదే...!

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- విద్యారంగ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న తెలంగాణ సర్కార్
- శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న విద్యాసంఘాలు
- కాంగ్రెస్, విద్యార్థి నాయకుల అరెస్టులతో రణరంగంగా మారిన షాద్‌నగర్ చౌరస్తా...
- రాస్తారోకో, ధర్నాలతో స్తంభించిన ట్రాఫిక్

షాద్‌నగర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ధర్నాలో పాల్గొన్న విద్యార్థినిలు

షాద్‌నగర్, మార్చి 1, (ప్రభాతవార్త) : ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలకు ఆగమైపోతున్నారని, మొగ్గదశలోనే అసువులుబారుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విద్యార్థుల మరణాలకు ముమ్మాటికి ఈ ప్రభుత్వ వైఫల్యమేనని, ఈ పాపం వారిదేనని ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన సాత్విక్ నార్సింగ్‌లో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం పెట్టిన మానసిక, శారీరక చిత్రహింసలను భరించలేక మంగళవారం సాయంత్రం కళాశాల హాస్టల్‌లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోవడంతో బుధవారం షాద్‌నగర్ పట్టణంలో విద్యార్థి, ప్రతిపక్ష పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆందోళన, రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలకు ఇంకెంత మంది బలి కావాలంటూ వారు నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక్కసారిగా విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కారులు ఆందోళనలు చేపట్టడంతో షాద్‌నగర్ చౌరస్తా రణరంగంగా మారిపోయింది. ప్రభుత్వానికి, కార్పోరేట్ విద్యాసంస్థలకు విరుద్ధంగా నినాదాలు చేస్తూ ఆందోళనలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు మితిమీరిపోతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడ చూసిన విద్యార్థుల మరణాలే కనిపిస్తున్నాయని, ఈ పాపం ముమ్మటికి తెలంగాణ ప్రభుత్వానిదేనని ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనలోనే కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అభం శుభం తెలియని విద్యార్థులు ఇంకెంత మంది మృతి చెందాలి కేసీఆర్ అంటూ... ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సొంత జిల్లాలోనే కార్పోరేట్ సంస్థలు పరిఢీరులా ఉంది అంటే వీరి పాలన ఏవిధంగా ఉందో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. కార్పోరేట్ సంస్థలు చెల్లించే కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ పెద్దలు వారిని ఇష్టారాజ్యానికి వదిలేసిందని ఆయన విమర్శించారు. శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యం చిత్ర హింసలు భరించలేక సాత్విక్ మృతి చెందడం చాలా బాధకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ కళాశాల యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకొని సాత్విక్ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండి చేశారు. సాత్విక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల యాజమాన్యం తరుపున రూ.50లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మృతిని కుటుంబానికి సరియైన న్యాయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం....

నార్సింగ్‌లోని శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం పెట్టిన హింసను భరించలేకనే సాత్విక్ తన నిండు ప్రాణాలను బలి తీసుకున్నాడని, అతనినీ శారీరకంగా, మానసింగా హింసించిన ఆ యాజమాన్యంపై వెంటనే చర్యలు చేపట్టాలని షాద్‌నగర్ చౌరస్తాలో ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పాత జాతీయ రహదారి సుమారు గంట పాటు పూర్తిగా స్థంబించిపోయింది. దీంతో పోలీసులు విద్యార్థి, ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేయడంతో ఒక్కసారిగా షాద్‌నగర్ పట్టణం రణరంగంగా మారిపోయింది. కొంత మంది విద్యార్థులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌లను పోలీసుల అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసుల అరెస్టులను నిరసిస్తూ విద్యార్థి సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్ ఖాన్, కార్మిక నాయకుడు రఘు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, ఖదీర్, శ్రీకాంత్, ముబారక్, లింగారెడ్డిగూడ ఆశోక్, సీతారాం, హాజిపల్లి ఉప సర్పంచి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఎబీవీపీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

-ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు

షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి 35వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రం లోని పీఆర్ఆర్ కళాశాలలో, మండల పరిధిలోని ముద్దెంగూడ, గొళ్లూర్‌గూడ గ్రామాల్లో ఆయన విగ్రహాలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీ పీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం గొళ్లూర్‌గూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాటా ్లడుతూ.... దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడన్నారు. క్రీడల అభివృద్ధి కోసం గ్రామీణ పేద క్రీడాకారులకు సహాయం చేస్తామన్నారు. షాబాద్ మండలం పరిశ్రమల హబ్‌గా తయారైందని, యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. చంద న్‌వెల్లి, సీతారాంపూర్ పరిశ్రమల హబ్‌గా తయరవుతుందని, యువతకు ఉపా ధి లభిస్తుందన్నారు. దేశం మొత్తం షాబాద్ మండలం వైపు చూస్తుందన్నారు. రానున్న రోజుల్లో షాబాద్ మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

క్రీడల పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం....

గత ఆరు రోజులుగా పట్నం రాజేందర్‌రెడ్డి స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్, వలీబాల్, క్యారం పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి రూ.1లక్ష నగదుతో పాటు మెమోంటో, రన్నర్‌కు రూ.75వేల నగదుతో పాటు మెమోంటోను అందజేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ చైర్మెన్ నర్సింగ్‌రావు, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట్ల మహేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకటయ్య, జడల రాజేందర్‌గౌడ్, కృష్ణాగౌడ్, కృష్ణాగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రమేష్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీ

ప్రీతి మృతి మరవకముందే మరో ఘటన జరగటం బాధకరం

కొండుర్గు, మార్చి 1, (ప్రభాతవార్త) : వైద్య విద్యారిథిని ప్రీతి మరణం మరువకముందే మరొక ఘటన జరగటం విచారకరమని, రాష్ట్రంలో విద్యాశాఖ పనిచేస్తున్నట్టా లేదా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాదానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సంపాదన మీద ఉన్న దృష్టి ప్రైవేటు విద్య సంస్థలకు విద్యార్థులపై లేదని ఆయన ఆరోపించారు. ప్రైవేటు విదాయ సంస్థలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్న విద్యాయర్థులకు కుటుంబాలకు ఆర్థిక సహాయం చచేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధార్యుడాన్ని కలిగిస్తాయని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. బుదవారం ఇందూరు యంపిటిసి పటేల్ ప్రవీన్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన పలేట్ వీర్‌శెట్టి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సహజమేనని,క్రీడలతో స్నేహ సంబందాలు బలపడుతాయని అన్నారు. ఎవరు కూడా మనస్పర్థలు పెట్టుకోకుండా గెలుపే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్ దీపా నర్సిములు, ఇందూరు సర్పంచ్ సాతంగారి పద్మ, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఎస్.నారాయన్‌రెడ్డి, పెద్దేముల్ ఎప్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రుక్మాపూర్ మాజీ సర్పంచ్ టి.రమేష్, ఇందూరు మొగులప్ప,నయ్యుం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు రూ. 210 కోట్లు

కీసర, మార్చి 1 ప్రభాతవార్త : నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చౌరస్తా నుండి యంనంపేట, చర్లపల్లి నుండి ఔటర్‌రింగ్ రోడ్డు కరీంగూడ వరకు హెచ్ఆర్‌డిసిఎల్ ఆద్వర్యంలో రోడ్డు విస్తరణలో భాగంగా రూ. 209.80 కోట్లు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు.అందులో భాగంగా బుధవారం ఏజెన్సీ ఆద్వర్యంలో సర్వే చేయగా చైర్మన్ దగ్గరుండి పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి,డిఇఇ సుదర్శనం రఘు తదితరులు పాల్గొన్నారు.

స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

పిఆర్‌టియు గుర్రం చెన్నకేశవరెడ్డి

ఉపాధ్యాయుల సమావేశంలో చెన్నకేశవరెడ్డి

దోమ.మార్చి 1 ప్రభాతవార్త : స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికి న్యాయం చేయుటకు కృషి చేస్తానని పిఆర్‌టియు అదికార అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు.బుదవారం నాడు దోమ మండల పరిదిలోనిబోంపల్లి, అయినాపూర్, దాదాపూర్, దోమ, కస్తూరీబాగాందీ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉపాధ్యాయులతో ఎంఎల్‌సి ఎన్నికల సందర్భముగ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మార్చి 13న జరిగే ఎన్నికలకు ఉపాధ్యాయులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.జిల్లాల విభజనలో బాగంగ 317 జివో ఆదారంగా ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని హామి ఇచ్చారు.పండిత్,పియిటి ల అబ్జేడేషన్,చేయించే బాద్యత పిఆర్‌టియు సంఘానిదేనని 398 వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు పెండింగ్ డిఏలుఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్‌లు, ప్రమేషన్‌లు పారదర్శకంగా జరుగాతాయని గుర్తు చేశారు.సిపిఎస్ రద్దు వంటిసుదీర్గ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా అద్యక్షులు చంద్రశేఖర్,మండల అద్యక్షులుకేశవవు,కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర బాద్యులు గోపాల్,పురందాస్,హరిలాల్,కృష్ణయ్య,ప్రకాష్,శివశంకర్, భీమ్యా నాయక్, ప్రవీణ్, ఖదీర్,చంద్రశేఖరెడ్డి,వీరప్ప,ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అర్రం వినయ్ బాబును గెలిపించాలి

-ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ

చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్రం వినయ్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ

చేవెళ్ళ, మార్చి 1, ప్రభాతవార్త ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రొఫెసర్ అర్రం వినయ్‌బాబును గెలిపించాలని ఉపాధ్యాయ,ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అద్యక్షులు ఉప్పు సత్యనారాయణ అన్నారు. బుదవారం చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలోని ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ,ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అద్యక్షలు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వినయ్‌బాబును ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపకుల దీర్ఘకాలిక సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామన్నారు. పది సంవత్సరాలుగా బదిలీలు లేవని, సకాలంలో జీతాలు రావట్లేదని, తెలంగాణ ఇక్రిమెంట్ ఊసే లేదన్నారు. 2013 నుంచి 2018 వరకు జిపిఎఫ్‌కు మ్యాచింగ్ గ్రాండ్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల లక్ష్మి, కిరణ్‌కుమార్, వీరన్న, సునీతరాణి, సునీత, సంతోష, శృతి, శొభారాణి, ఉమా గంగ, సంతోష్, మోడల్ స్కూల్ అధ్యాపకులు అంజనేయులు, లక్ష్మి ప్రసాద్ గౌడ్, అమీర్, శ్రీదేవి, ప్రసన్నకుమారి, మల్లేశ్వరి, రుక్మిణి, సుధిక, అనంత, ఆస్మా, రజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వెంకట్‌ప్రసాద్

కొడంగల్,మార్చి1ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్‌గా కోస్గీ పట్టణానికి చెందిన సామాల వెంకట ప్రసాద్‌ను నియమించారు.ఈ మేరకు బుధవారం హైద్రాబాద్‌లో పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతులమీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నట్లు వెంకట్‌ప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.త్వరలోనే గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పార్టీ నాయకుల సమన్వయంతో కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో టీడీ పీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌ప్రసాద్‌ను అభినందిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు

నాగ్సాన్‌పల్లిలో విద్యార్థులు స్వయం పరిపాలన జరుపుకుంటున్న దృశ్యం

నాగ్సాన్‌పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన

పాపన్నపేట, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తోటి విద్యార్థులకు ఒక రోజు ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలు బోధించడం ఆకట్టుకుంది. డిఈఓగా వసిఫ్, ఎంఇఓగా భార్గవి, ప్రధానోపాధ్యాయులుగా నాజ్నీన్ వ్యవహరించారు. ఉత్తమంగా విధులు నిర్వహించిన విద్యార్థులకు కొడపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నవీన్, సురేష్, రాజ్ మనోహర్, ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు కిషన్, రాజు, సుధారాణి, అన్నపూర్ణ, చంద్రకళ, పాఠశాల చైర్మన్ ఆనంద్ అభినందించారు.

పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

బిఆర్ఎస్ పాలనలో గ్రామాలకు మహర్దశ : ఎమ్మెల్యే

బెజ్జంకి, మార్చి 1, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రూ.4కోట్లతో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సీసీ రోడ్ల తో పాటు గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించి గ్రామాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కు లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతలక్ష్మీ, కో-ఆప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి మల్లేశం, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, తిరుపతి, లక్ష్మణ్, శేఖర్‌బాబు, దేవయ్య, సురేష్, శ్రీకాంత్, మోహన్, సుదర్శన్, అశోక్, తిరుపతి, మహేష్, రూపేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా సంపత్‌కుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ఎ.సంపత్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట కీర్తి ప్రతిష్టలను దేశస్థాయిలో నిలిపేలా కృషి చేస్తానన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న రవీందర్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, వైస్‌చైర్మన్ కనకరాజు తదితరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు నాగరాజురెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, నాయకం లక్ష్మణ్, సతీష్, మేర సత్తయ్య, మోయిజ్, నాగరాజు, వంగ తిరుమల్‌రెడ్డి, పయ్యావుల ఎల్లం, తెల్జిరీ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం లింగాపూర్ అధ్యక్షుడిగా కృష్ణగౌడ్

నియామక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి

తొగుట, మార్చి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని గీత పారిశ్రామిక సహకార సంఘం లింగాపూర్ గ్రామ అధ్యక్షుడిగా అల్వాల కృష్ణగౌడ్‌ను ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చేపురు ఎల్లాగౌడ్, కోశాధికారిగా చేపురి నర్సింహులుగౌడ్, డైరెక్టర్లుగా నందారం మంగ, బండారు వెంకటలక్ష్మీలను ఎన్నుకున్నారు. నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులకు నూతన పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బెజ్జంకి, మార్చి 1, ప్రభాతవార్త : కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గూడెం సర్పంచ్ దేవ రాజశ్రీ అన్నారు. బుధవారం గూడెం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపిడిఓ దమ్మని రాముతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి కంటి వెలుగు శిబిరాలు ఎంతో మేలుచేస్తాయన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులు అవసరమైతే అద్దాలు అందించడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో నాయకులు ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

జంగరాయిలో స్వయంపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త: విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను భోదించారు. చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలోని ప్రాథమిక పాటశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా సిద్దూ, ప్రధానోపాధ్యాయురాలిగా అక్షయ, ఉపాధ్యాయులుగా కార్తిక్, సాయి,అనిల్, జస్వంత్, ప్రకాష్, కిరణ్, అక్షర, రమ్మ, పూజ, వైష్ణవి, సోని, సంతోష, బార్గవిలు వ్యవహరించారు. కార్యక్రమంలో పాటశాల ప్రదానోపాధ్యాయుడు గంగారావ్, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, నిర్సింలు, రమేష్, మాదవి, రోజా, శివకృష్ణలు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

మర్కుక్, మార్చి 1 (ప్రభాతవార్త): మసకబారిన కళ్లకు కంటి వెలుగు కార్యక్రమంలో వెలుగులు తెచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉంటామని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలతో పాటు ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్నసుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజు, మల్టీపర్పస్ హెల్త్ ఎక్సెన్షన్ ఆఫీసర్ ఎండి.షకీల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు ధర్మారెడ్డి, హన్మంతరెడ్డి, తిరుపతిరెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇప్పలగూడెంలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రామచంద్రం తదితరులు

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

మర్కుక్, మార్చి 1 (ప్రభాతవార్త):

తెలంగాణ టీచర్స్ జాక్ బలపర్చిన పిఆర్‌టియు అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. రంగారెడ్డి,హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలపరిధిలోని పాములపర్తి, మర్కుక్, దామరకుంట, చేబర్తి తదితర పాఠశాలల్లో బుధవారం ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పిఆర్‌టియు సంఘం సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించి ఓటరు స్లిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు మాత్రమే పనిచేస్తుందని, ఆ సంఘం బలపర్చిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పత్రంలో 11వ నెంబర్‌లో తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజ్యం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎన్. లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబొద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌చారి, ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, కృష్ణమూర్తి, నాయకులు వైవి ఎన్.రెడ్డి, కేశవరెడ్డి, రమణారావు, సురేందర్‌రెడ్డి, రమేష్, బ్రమరాంభ, లావణ్య పాల్గొన్నారు.

పాములపర్తిలో ప్రచారం నిర్వహించి స్లిప్‌లు అందిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

హుస్నాబాద్ గాంధీ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

చిన్నారుల కడుపులు మాడ్చొద్దంటూ

ఎబివిపి ఆధ్వర్యంలో బిసి వసతిగృహ విద్యార్థుల ఆందోళన

హుస్నాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకునే చిన్నారులమైన తమ కడుపులు మాడ్చొద్దు అంటూ మంగళవారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో హుస్నాబాద్‌లోని గాంధీ చౌరస్తాలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బిసి హాస్టల్ విద్యార్థులు రోడెక్కారు. నిత్యం నాసిరకం భోజనం పెట్టడం ఏమిటని అడిగితే హాస్టల్ వార్డెన్ బెదిరింపులకు పాల్పడుతన్నారని వారు ధ్వజమెత్తారు. నాసిరకం భోజనం విషయంలో ఇరవైరోజుల క్రితమే జిల్లా కలెక్టర్‌తోపాటు బిసి సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని విద్యార్థులు వాపోయారు. ఇప్పటికైనా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు విచారణ చేపట్టి విద్యార్థుల కడుపులు మాడ్చకుండా చూసుకోవాలని, అలాగే వసతిగృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. అధికారులు స్పందించని పక్షంలో ఎమ్మెల్యే కార్యాలయం, జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

నేడు రేణుక ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపు

హుస్నాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలోని హుండీ లెక్కింపు ఉదయం 10.30గంటలకు ప్రారంభమౌతుందని ఈవో విశ్వనాథశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు సిద్దిపేట డివిజన్ దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారిని రావాల్సిందిగా ఆహ్వానించినట్లు తెలిపారు.

దేశానికే ఆదర్శం 'కంటివెలుగు'

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఎంపిపి

చిన్నకోడూరు, మార్చి 1, ప్రభాతవార్త : కంటి వెలుగు పథకం దేశానికి అదర్శంగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లిలో బుధవారం సర్పంచ్ తాళ్లపల్లి స్వరూప ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు పథకాన్ని ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా అరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి,సొసైటీ చైర్మన్లు సదానందంగౌడ్, ములకల కనకరాజు, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు మేడికాయల వెంకటేశం, ఎంపిటిపి పద్మమల్లేశంగౌడ్, ఉప సర్పంచ్ షాదుల్లా, ఎంపిడిఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందరికీ కంటి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నంగునూర్, మార్చి 1, ప్రభాతవార్త : అందరికీ ఉచిత కంటి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండలం జెపి తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ భూక్య బిక్షపతినాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు ఉచిత కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్య బిక్షపతినాయక్, ఎంపిటిసి జోస్నా నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ అంజనేయులు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి

-మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

శివ్వంపేట, మార్చి 1 ప్రభాతవార్త: మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వ్యక్తులపై ప్రభుత్వాలు వెంటనే స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టరేట్ అవార్డు గ్రహీత, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రొండ మల్లారెడ్డి బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. రాను రాను దేశంలో విద్వేష ప్రసంగాలతో మతాల మధ్య గొడవలు సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చట్టం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో ర్యాగింగ్ పెరిగిపోతుందని, వాటిపై నిఘా వేస్తూ మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని రొండ మల్లారెడ్డి అంటున్నారు. మత ధర్మాలపై దుర్మార్గంగా వ్యవహరిస్తూ విద్వేష ప్రసంగాలు చేస్తున్న బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించి ఆయనకు సూచనలు అందిస్తున్న వారిపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మెడికో డాక్టర్ ప్రీతి మరణం ప్రతిఒక్కరినీ కలిచి వేసిందని, తాము కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మల్లారెడ్డి చెప్పారు. అంతకుముందు రొండ మల్లారెడ్డి జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ మహిళా అధ్యక్షురాలు షీబా, సౌత్ ఇండియా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు జే. థామస్‌ను కలిసిన తరువాత ఈ ప్రకటన చేశారు. ఆయన వెంట ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్వాల్ దయానంద్, సిద్ధిపేట అధ్యక్షులు, ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు పెంటం స్వామి ఉన్నారు.

హోమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

అయ్యప్ప దేవాలయం 21వ వార్షికోత్సవం

హుస్నాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై గల అయ్యప్పస్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రుద్రశాస్త్ర హోమాన్ని 48 మంది దంపతులతో ఘనంగా నిర్వహించారు. హోమం ఉదయం సుప్రభాత సేవలతో ప్రారంభించారు. అనంతరం అష్టదిక్పాలక బలిపూజ, పడిపూజ నిర్వహించారు. అనంతరం 300 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, వాల సుప్రజనవీన్‌రావు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకన్న, గౌరవ అధ్యక్షుడు చంద్రయ్య, అశోక్, సంపత్, రమణ పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హుస్నాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం రోజున హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పరీక్షప్యాడ్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగధీశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటయ్య,బండారు మనీల, శంకర్, శ్రీనివాస్, రాజమహుదూర్, హుస్నాబాద్ 11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న ఎడిసి జ్యోతి

కొమురవెల్లి, మార్చి 1, ప్రభాతవార్త : శ్రీమల్లికార్జున స్వామిని ఎడిసి కె.జ్యోతి బుధవారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో బాలాజీ, అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఏఈఓ అంజయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

కొమురవెల్లి, మార్చి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన భాగ్యకు బుధవారం సిఎం సహాయ నిధి నుంచి మంజూరు వచ్చిన చెక్కును జడ్పీటిసి సిద్దప్ప నాయకులు తలారి కిషన్, గొల్లపల్లి కిష్టయ్య, జయరాములు, అంజనేయులు చేతుల మీదుగా అందించారు.

పేద కుటుంబానికి ఆర్థిక చేయూత

సిద్దిపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త : నారాయణరావుపేటకు చెందిన మహమ్మద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.50 వేల అర్థిక సహాయం అందించారు. అలాగే రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందచేశారు. ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కులమతా లకు అతీతంగా అపదలో ఉన్న ప్రతి పేద వారిని అదుకుంటుందన్నారు. యువత సేవ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. పేదలను అదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు.

బాధిత కుటుంబాలకు జడ్‌పిటిసి పరామర్శ

కొల్చారం, మార్చి 1 ప్రభాతవార్త: పార్టీ కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీ తరపున చేదోడు వాదోడుగా ఉండి వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని కొల్చారం జెడ్పీటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో ఆకుల మరియమ్మ, పుట్టి ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిల సహాయ సహకారాలతో అతి త్వరలోనే రైతుభీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం, మార్చి 1 ప్రభాతవార్త: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన జె. విజయలక్ష్మీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.32 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, సర్పంచి మన్నె శ్రీనివాస్, రాజాగౌడ్, నర్సింలు, డీలర్ ప్రభాకర్, ఏగొండ, సంతోష్, సర్పంచి గోదావరి, వేమారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రజలకు వరం కంటి వెలుగు : సర్పంచ్

కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరికీ వరంగా మారిందని కొంగోడ్ గ్రామ సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి మందులు, కంటి అద్దాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సౌజన్య, కంటి వెలుగు సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 1, ప్రభాతవార్త :

రామాయంపేట పట్టణానికి చెందిన తుడుం పోచయ్య (దాస్) ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బధవారం నాడు మృతుడి కటుంబసభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పారు. అంతేకాకుండా వారికి తక్షణ సహాయం కింద రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, 1వ వార్డు కౌన్సిలర్ బొర అనిల్‌కుమార్, మండల అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, ఎంపిటీసీ నాగులు, నాయకులు బైరం కుమార్, శ్యాంసుందర్, మహేందర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్, మధుసూదన్‌గౌడ్, మర్కు సతీష్ సాగర్, భానుచందర్, శ్రీకాంత్, రాజు, అధిల్, బొట్ల బాబు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్

వరిగుంతం గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్

కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త: మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో బుధవారం ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలన గురించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్‌గౌడ్, సహ ఇంచార్జి శ్రీధర్, బూత్ అధ్యక్షులు అరుణ్, అంజి, బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అంసానిపల్లి గ్రామంలో...

కొల్చారం, మార్చి 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో బుధవారం ప్రజా గోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలన గురించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి కమ్మరి వెంకటేశం, సహ ఇంచార్జి రామకృష్ణ, బూత్ అధ్యక్షులు రవీందర్‌గౌడ్, రమావత్ గణేష్, శివ, మురళి, రాజు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, మార్చి 1 ప్రభాతవార్త: పేదింటి ఆడపడుచు వివాహానికి బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రఘువీర్‌రామిరెడ్డి పుస్తె మెట్టెలను అందజేశారు. చిన్నమనపూర్ గ్రామానికి చెందిన మంగలి కేశయ్య, నిర్మల దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీర్‌రామిరెడ్డి పుస్తె మెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంల బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి రవికాంత్, బూత్ అధ్యక్షులు జోగిపేట బాబాగౌడ్, జిల్లా నాయకులు అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తెలు, మెట్టెలు అందజేసిన సర్పంచ్

చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధ

సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తున్న చాందీబాయి

తెరాస హయాంలోనే తండాల అభివృద్ధి

ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి

నారాయణఖేడ్, మార్చి 1 ప్రభాతవార్త: తెరాస ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని ఖేడ్ ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి అన్నారు. బుధవారం ర్యాకల్‌లో ఎన్ఆర్జీఎస్ పథకం కింద రూ.10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. బుధవారం ర్యాకల్ గ్రామంలో సీసీ రోడ్ల పనులను ఎంపిపి అధ్యక్షురాలు చాందీబాయి చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ తనయులు కర్ర రమేష్‌చౌహాన్, సర్పంచ్ సుజాత,ఉప సర్పంచ్ జైపాల్ యాదవ్,మాజీ సర్పంచ్ అంజయ్య, రాజేశ్వర్, బి.ఆర్.ఎస్. గ్రామ అధ్యక్షులు సాయాగౌడ్, నాయకులు పండరి,సంగమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌సీఓ

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌సీఓ

సిర్గాపూర్, మార్చి 1 ప్రభాతవార్త: సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకుల పాఠశాలను సంగారెడ్డి జిల్లా ఆర్సీఓ తనిఖీ చేశారు. బుధవారం నల్లవాగు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సౌకర్యాలు ఏవిధంగా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నా రు. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం సరైన సమయానికి వడ్డిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు తెచ్చేలా ఉపాధ్యా యులు కృషి చేయాలని అన్నారు. సిర్గాపూర్ మండల ఎం.ఈ.ఓ శంకర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షునిపై దాడి చేయడం సరి కాదు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 1 ప్రభాతవార్త: పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై భారాస నాయకులు దాడి చేయడం సరైంది కాదని టీపీసీ సీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఖేడ్‌లోని మాజీ ఎమ్మెల్యే పి. కిష్టారెడ్డి నివాస గృహంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తుంటే ఓర్వలేని భారస నాయకులు దాడి చేయడం తగదన్నారు. భారస నాయకులు ఓర్వ లేకనే ఇలాంటి దాడులకు తేగబడుతున్నారని అన్నారు. డీసీసీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజి రెడ్డి, నారాయణ జాదవ్, రాజు, కృష్ణ, అర్జున్ పాల్గొన్నారు.

ప్రజల యోగక్షేమాలే సిఎం కేసిఆర్ లక్ష్యం

కంటివెలుగు కార్యక్రమంలో సర్పంచ్ సునంద

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సదాశివపేట, మార్చి 1, ప్రభాతవార్త: మండలంలోని ఎంకేపల్లి గ్రామంలో బుధవారం కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నాగరి గారి సునంద, శేఖర్ అధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావల్సిన మందులు, కళ్ళజోళ్ళు పంపిణి చేశామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజల యొక్క యోగ క్షేమాలు చూడటమే తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ యొ క్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, టిఆర్ ఎస్ నాయకులు నాగరి గారి శేఖర్, షబ్బీర్, పెంటయ్య, ఫారుక్, అంజ య్య, నర్సిములు, వార్డు సభ్యులు ప్రభు, రాజు, రవి, ఫిరోజ్, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి : ఎమ్మెల్సీ

గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త): రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగలు, పొద్దుతిరు గుడువిత్తనాల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకటేష్‌గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలుచేసి రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందుతుందన్నారు. గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, జెడ్‌పిటిసి మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వైస్ ఎంపిపి కృష్ణగౌడ్, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, ఏడిఏ బాబునాయక్, ఏఓ నాగరాజు, కొన్నె రాజిరెడ్డి, సూపర్‌వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో త్రైమాసికంలో తిరుగులేనివృద్ధి నమోదు

కేఎస్‌బీలిమిటెడ్ నాలుగో త్రైమాసికంలో తిరుగులేనివృద్ధి నమోదు చేసింది. ఈ ఏడాది పనితీరుగురించి కేఎస్‌బీ లిమిటెడ్ సేల్స్ మార్కెటింగ్ డైరెక్టర్ ఫరూక్ భాతెన మాట్లాడుతూ ఈ సంవత్సరం తాము రూ.18,220మిలియన్ల సంచలనాత్మక విక్రయాలను నమోదు చేశామన్నారు. ఇలాంటి ఆకాంక్షపూరిత గుణాంకాల సాధనకుగాను తమ ఫోకస్ స్ట్రాటజీ అని నిలకడతో కూడిన ప్రయత్నాలవల్లనే ఈవృద్ధి సాధించామన్నారు.

గ్రీన్ కన్వారన్ మారథాన్‌కు స్పాన్సర్‌గా వ్యవహరించిన క్లోవ్ డెంటల్

గ్రీన్ కన్వారన్ మారథాన్‌కు అతిపెద్ద డెంటల్ చైన్ అయిన క్లోవ్ డెంటల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వశాఖతో కలిసి గ్రీన్ కన్వారన్ మారథాన్‌ను స్పాన్సర్ చేసింది. ఈ సందర్భంగా క్లోవ్ డెంటల్ చీఫ్ క్లినికల్ ఆఫీసర్ లెఫినెంట్ జనరల్ డా.విమల్ అరోరా మాట్లాడుతూ భారతదేశంలో నానాటికీ తగ్గిపోతున్న పచ్చని చెట్లను కాపాడేందుకు వాటిని సంరక్షించేందుకు ఈ గ్రీన్ కన్వారన్ మారథాన్‌లో భాగం కావడం తమకు గర్వంగాఉందన్నారు.

పార్టీ బతోపేతానికి తన వంతు కృషి

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి

నారాయణఖేడ్, మార్చి 1 ప్రభాతవార్త: వైఎస్సార్ తెలంగాణ పార్టీకి తన వంతు శయశక్తులా ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి బుధవారం నియమకపు ఉత్తర్వులను జారీచేశారు. అనంతరం బుధవారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రతి మండలంలో మండల కమిటీలు, గ్రామాల్లో గ్రామ కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. పార్టీ బలోపేతనికి తన వంతు శయశక్తులా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డికి తన అభినందనలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. పేదలకు భూ పంపిణీ , రైతులకు రుణమాఫీ, 108,104 ఆరోగ్యశ్రీ ,తదితర అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.ప్రస్తుతం బాపు మల్ శెట్టి రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్నారు. గతంలో పలు పార్టీల్లో ఎన్నో పదవులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోవిందయాదవ్, కోంగారి మల్లారెడ్డి, ఎన్.శిరోమణి,రామన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాపుమల్‌శెట్టి

మండల కేంద్రంలో విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడిన దృశ్యం

జన వాసాల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

- లారీ తాకడంతో తెగిపడిన విద్యుత్ వైర్లు
- తప్పిన ప్రమాదం.. ఆందోళనలో ప్రజలు

కంగ్టి,మార్చి 1, ప్రభాతవార్త: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఓ లారీ ఢీకొట్టిన సంఘటనలో విద్యుత్ వైర్లు తెగిపడిపోయిన సంఘటన మండల కేంద్రమైన కంగ్టిలోని దళిత కాలనీలో మంగళవారం రాత్రికి చోటు చేసుకుంది. అటుగా పత్తి లోడ్‌తో వెళుతున్న లారీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభంను ఢీకొనడలో వైర్లు తెగిపోయి రోడ్డుపై పడిపోయాయి. విద్యుత్ స్థంభం పడిపోయినట్లు గ్రామస్థుల ధ్వార తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. గ్రామం గుండా నిత్యం పలు సంఖ్యలో దేగుల్‌వాడి-పిట్లంకు వాహనాలు వస్తూ పోతూ ఉంటలాయని, రద్దీగా ఉండే ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్థంబాలు ఉండటం ప్రమాదకరమని విద్యుత్ అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందనవి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిండు ప్రాణాలు గాల్లో కలవకముందు విద్యుత్ అధికారులు ప్రజలతీ రద్దీగా ఉండే ప్రాంతాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలను తొలగించాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు.

అంగన్‌వాడిలకు కనీస వేతనాలు అందించాలి

సీఐటియు జిల్లా అధ్యక్షులు మల్లేశం

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం

జహీరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: అంగన్‌వాడిలో విధులు నిర్వహిస్తున్న వారికి కనీస వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలోఇన సిడిపిఓ కార్యాలయం ముఉందు సిఐటియు నాయకులు, అంగన్‌వాడి బాధ్యులు భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను పట్టించుకోకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తూ బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేందుకు రెండు ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అందించకుండా, పెన్షన్‌లు ఇవ్వకుండా రెటైర్మెంట్ లాభాలు అందించకుండా టిఏడిఏలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఉదహరించారు. అంగన్‌వాడీలకు కనీసం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, అంగన్‌వాడి యూనియన్ అధ్యక్షురాలు శోభ, నాయకులు గౌరమ్మ, జగదాంబ, నాగమణి, విజయలక్ష్మి, చంద్రకళ, రహన, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కాకూల్‌లో ఎగిరిన ఎర్ర జెండా

-కార్మిక సంఘం అధ్యక్షులుగా మల్లేశం



రాకూల్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లేశంను సన్మానిస్తున్న దృశ్యం

జహీరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని కవేలి సమీపంలోని రాకూల్ పరిశ్రమలో జరిగిన ఎన్నికల్లో సిఐటియు, హెచ్ఎంఎస్ బిఎంఎస్ కూటమి పోటీ పడ్డాయి. పోటీలో కార్మికులు అందరూ సిఐటియు పక్షానికి మద్దతు ప్రకటించడంతో హెచ్ఎంఎస్, బిఎంఎస్‌లు పోటీ నుంచి తప్పుకోవడంతో సిఐటియు ఎన్నిక ఏకగ్రీవంగా పూర్తయింది. ఎన్నికల ఏకగ్రీవం కావడంతో కార్మికులు ఆనందోత్సవాలతో కర్మాగారం ముందు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బీరం మల్లేశంను కార్మికులు, సిఐటియు నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ కార్మికులకు చేసిన హామీలను నెరవేర్చడం ఖాయమన్నారు.యూనియన్ నాయకులు బి రామ్‌చందర్, జిల్లా కార్యదర్శి ఎస్ మైపాల్, నాయకులు శివరామారావు, నర్సింహారెడ్డి, మహేంద్రా ఆండ్ మహేంద్రా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందం కోసం బిఎంఎస్‌ను గెలిపించండి

-బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లేశం

గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త): రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడ గుర్తుకు ఓటువేసి బిఎంఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లేశం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమ పథకాలు, కార్మికులకు అందించిన బిఎంఎస్‌ను విమర్శించే నైతిక హక్కు సిఐటియుకు లేదని ఆరోపించారు.బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు చెన్నకేశవులు, మోహన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఐవిఎల్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అభివృద్ధి పథంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, మార్చి 1, ప్రభాతవార్త: అమీన్‌పూర్ పురపాలన సంఘం కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమీషనర్ సుజాతల అధ్యక్షతన ఏర్పాటు చేసిన 2023-24 వార్షిక సాధారణ అంచన బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొని ఈ క్రింది ఎజెండాలో పొందుపర్చిన అంశాలన్నిటిని తీర్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ పన్ను రాబడి నుండి రూ.1800.69లక్షలు, పన్నేతర రాబడి రూ.2649.00 లక్షలు, ప్రారంభ నిలువ 63.08 మొత్తం కలిపి 45కోట్ల 07వేలుగా, మిగులు రూ. 112.54లక్షలుగా అంచనా వేయడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాలుగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించిన కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు కూడా పట్టణ అభివృద్ధికి అందరు సహకరించాల్సిందిగా కోరారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించుటకు కృషి చేయాల్సిందిగా చైర్మన్ పాండురంగారెడ్డి కౌన్సిల్ సభ్యులకు కోరారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు డిఎస్పీ శ్రీ భీంరెడ్డి, అమీన్‌పూర్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, డైఈఈ వెంకటరమణ, ఆర్ఓ వెంకటరామయ్య, విద్యుత్ 7ఏఈ మణికంఠ, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై చాల్కి విద్యార్థులకు అవగాహన

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

న్యాల్‌కల్, మార్చి 1, ప్రభాతవార్త: సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో సైబర్ నేరాలు మితిమీరిపోతున్నాయని ఎస్ఐ వినయ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లను జాగ్రత్తగా వినియోగించాలని, గుర్తు తెలియని వారితో అనవసరంగా చర్చించవద్దన్నారు. తమను మాయమాటలో పెట్టి సైబర్ నేరాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయన్నారు. గ్రూప్‌లలో, గుర్తు తెలియని నంబర్‌లతో వచ్చిన లింక్‌లపై క్లిక్ చేయరాదన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని, లాటరీ తగిలిందని తమకు వచ్చిన ఓటిపి చెబితే బహుమానాలు అందుకోవచ్చని తాము నమ్మేలా మాయమాటలు చెబుతారని, అలాంటి వాటికి స్పందించవద్దని సూచించారు. పిడి యాక్టు, మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. తమ కుటుంబ సభ్యులకు సైతం సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల మీనా, ఉపాధ్యాయులు మణికుమార్, విశాల, బాల్‌రెడ్డి, యాదయ్య, ఫయాజన, శ్యామల, గంగమోహన్ పాల్గొన్నారు.

కరపత్రికలను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

నేటి నుంచి పాదయాత్ర పల్లకి సేవ

కరపత్రికను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

ఝరాసంగం, మార్చి 1, ప్రభాతవార్త: దత్తగిరి మహారాజ్ 44వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే పాదయాత్ర పల్లకి సేవా కార్యక్రమం ఈ నెల 2వే తారీఖు నుంచి ప్రారంభించనున్నట్లు మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవదూతగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగింది. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బెల్లాపూర్ గ్రామం నుంచి 2వ తారీఖున పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమం ప్రారంభం అయి నారాయణఖేడ్, వట్‌పల్లి, న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల మీదుగా పాదయాత్ర పల్లకి సేవ బర్దీపూర్ గ్రామానికి చేరుకుంటుందన్నారు. పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాలను ఆయా గ్రామాల్లో ఘనంగా ఆహ్వానించి జయప్రదం చేయాలని అవదూతగిరి మహారాజ్ సూచించారు.

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌కు తమన్నా ప్రచారం

నాబ్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ దేశ వ్యాప్తంగా ప్రచారంలో భాగంగా నటి తమన్నా భాటియాతో కలిసి సప్నా ఆప్కాలోన్ హమారా క్యాంపెయిన్ ద్వారా వచ్చే ఆరు నెలల్లో 35 కోట్లకు పైగా వినియోగదారులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గోల్డ్‌లోన్, హామ్‌లోన్, బిజినెస్‌లోన్ మైక్రోఫైనాన్స్‌లోన్ విభాగాల్లో సామర్థ్యాన్ని ఇది మెరుగుపరుస్తుంది.

ఎంపిటిసి సంగమ్మ అకాల మృతి

న్యాల్‌కల్, మార్చి 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామ ఎంపిటిసి సభ్యురాలు పడకంటి సంగమ్మ (86) బుధవారం ఉదయం అకాల మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు పడకంటి వెంకట్‌కు సంగమ్మ మాతృమూర్తి. సంగమ్మ మృతి చెందినట్లు తెలుసుకున్న డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, న్యాల్‌కల్ సర్పంచ్ మఠం శివశంకరయ్య స్వామి, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఉపాధి హామి ఏపిఓ రంగారావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు సంగమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం సాయంత్రం జరిగిన అంతక్రియల్లో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ఆయా పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని సంగమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

ఎల్ఓసి అందచేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

పుల్కల్, మార్చి 1, ప్రభాతవార్త: మండలంలోని గొగుళూర్ తండాకు చెందిన మాజీ సివిల్ సప్లై సభ్యులు రవి నాయక్ సోదరుడు సంతోష్ నాయక్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందుకునేందుకు బుధవారం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ 1లక్ష 50వేల ఎల్ఓసిని అందచేశారు. సంతోష్ నాయక్ అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష యాభై వేల రూపాయలు మంజూరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందుకునేలా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డబ్బులు మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ముఖ్యమంత్రికి ప్రది ఒక్కరు రుణపడి ఉంటారన్నారు.

దళితవాడలో మురుగుకాల్వలు నిర్మించాలి

-సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నర్సింలు

కంది, మార్చి 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామంలోని దళిత వాడలో మురుగుకాల్వలను వెంటనే నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఎం నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం నాయకులతో కలిసి నర్సింలు గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని గొప్పలు చెప్పుకోవడం బాగుందని, అయితే దళిత వాడలు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరులో కాంట్రాక్టర్లు డబ్బులు దండుకుంటున్నారని,గ్రామాలకు నీటి సరఫరాలో విఫలమవతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఎర్దనూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నర్సింలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కారదర్శి ఎన్ శ్రీనివాస్, నాయకులు శంకరయ్య, బి శేఖర్, నరసింహులు, రమేష్, గణేష్, సతీస్ తదిరులు పాల్గొన్నారు.

గంగ్వార్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

న్యాల్‌కల్, మార్చి 1, ప్రభాతవార్త: మండలంలోని గంగ్వార్ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరం నిర్వరామంగా కొనసాగుతోంది. గ్రామంలో కొనసాగుతున్న శిబిరాన్ని బుధవారం క్వాలిటీ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో ప్రజల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెర్ల జయశ్రీ నిరంజన్‌రెడ్డితో కలిసి డాక్టర్ హైమావతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తారని, అందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలు కండ్లలో ఎలాంటి సమస్యలు ఉన్నా శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మిర్జాపూర్(బి) పిహెచ్‌సి పిహెచ్ఎన్ శామలా, మల్కాపురం మల్లికార్జున్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై కళాకారుల అవగాహన

నాగల్‌గిద్ద, మార్చి 1, ప్రభాతవార్త: మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో బుధవారం కంటి వెలుగుపై కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రదర్శనల ద్వార కళాకారులు ప్రజలక